# ముసలమ్మ తీర్పు

అది విశాఖపట్నంలోని జగదాంబ జంక్షన్. దగ్గర్లో **8** సినిమా **హాళ్ళు, 6 పెద్ద పెద్ద మెగా వస్త్రాలయాలు, బంగారు, వెండి, రత్న వజ్ర వైఢూర్యాల నగలు అమ్మే షాపులు ఉన్నాయి. వందలాది జనులు, కార్లు, స్కూటర్లు, ఆటోలు ఒకరినొకరు తోసుకుంటూ త్రొక్కిసలాడుకుంటూ ప్రవాహంలా కొట్టుకుపోతున్నారు.**

ఎవరూ ఎవర్నీ పలకరించటానికి తీరికలేని సమయం. సాయంత్రం 5.30 గంటలయ్యింది సుమారుగా. ట్రాఫిక్ రద్దీని అదుపుచేయలేక తలలు బద్దలు కొట్టుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు విజిల్స్ వేస్తున్నారు.

సరిగ్గా అలాంటి సమయంలో జరిగింది ఒక సంఘటన. 12 సం॥లు 14 సం॥లు మధ్య వయసు కుర్రాళ్ళు చిరిగిన చొక్కాలు, చెమటోడుతున్న ఒళ్ళు. కింగ్ జార్జి హాస్పిటల్ నుండి దసపల్లా జంక్షన్‌కి వచ్చే డౌన్‌లో జట్టు కట్టుకుని రోడ్డెలా దాటాలా అని ఆలోచిస్తున్నారు.

ఇంతలో ఎవరో విదేశీ యాత్రికుడేమో కారులో వెళుతూ ఒక రూపాయి వాళ్ళ వేపు విసిరేశాడు. మొదటి కుర్రాడు "అరే సోమూ రూపాయిరా" అన్నాడు. సోమూ చూసి వెంటనే ఆ రూపాయిని నేల మీద నుంచి తీసి కుడిచేతిలో పట్టాడు. 'ఇది నాదేరా' అన్నాడు. మొదటి కుర్రాడితో 'ఒరే రామూ బలే చాన్స్‌రా" అంటూ.

'చూసింది నేను బే' అని రాము, 'తీసింది నేను బే' అని సోమూ అనుకుంటూ చిలికి చిలికి గాలివానలా తగువు పెరుగుతోంది. తల్లుల్నీ తండ్రుల్నీ తిట్టుకోడం మొదలెట్టారు. అక్కడితో ఆగలేదు. వారి వారి అభిమాన హీరోలు కూడా మాటల్లోకి లాక్కువచ్చారు.

"ఏట్రా ఏవనుకుంటున్నావు నన్ను? నా పేరే చిరు జూనియర్ గాంగ్ లీడర్ని, ముఠా మేస్త్రినిరా, ఇది ఇంద్ర దెబ్బరా కాసుకో

జి. ఈశ్వరవర్మ



దమ్ముంటే" అన్నాడు రామూ.

"పోవే నేను బాలూనిరా! బాలూ అంటే తెలుసా నీకు నందమూరి బాలూ దెబ్బంటే గోలుకొండ అబ్బా అనాలిరా! 'లక్ష్మీ నరసింహా' 'సమరసింహారెడ్డి' దెబ్బంటే నీకు సినిమా లేనట్టుంది. నేను బాలా జూనియర్‌ని తెలుసా" అన్నాడు సోమూ.

కె.జి.హెచ్ డౌన్ కొస్తున్న అంబులెన్స్ సడన్ బ్రేక్ వేశారు. పూర్ణా మార్కెట్‌కి వెళుతున్న వేన్ బ్రేక్ కొట్టకపోతే ఆ ఇద్దరు కుర్రాళ్లలో ఎవరో ఒకరుగాని ఇద్దరు గాని ఆసుపత్రి పాలయ్యేవారు. వెనకాల వస్తున్న వాహనాలు బ్రేకులు పడ్డాయి. ట్రాఫిక్ జామ్ ప్రారంభం. డ్యూటీ దిగిన డాక్టర్లూ, సిస్టర్‌లూ ఒకవైపు, పూర్ణా టాకీస్, పూర్ణా మార్కెట్ జనం జగదాంబ, రమాదేవి, శారదా, చిత్రాలయ వగైరా సినిమా హాల్స్‌కు, చందన, బొమ్మన, కనక మహాలక్ష్మి, సి.ఎం.ఆర్ షాపులకు వెళ్ళే జనం, కోర్టుల్లో వాదన చేసి అలసిపోయిన లాయర్లూ నల్ల కోట్లతో ఆగిపోయారు.

నిమిషాలు గడుస్తున్న కొద్దీ ట్రాఫిక్ జామ్ పెరుగుతోంది కాని తగ్గటం లేదు.



ఈలోగా ఎవరో ఫోను చేశారేమో, రెండు ప్రముఖ కేబిల్ నెట్ వర్కులూ, మూడు ప్రముఖ దిన పత్రికల విలేఖరులు ముగ్గురూ, సినీ హీరోల అభిమాన సంఘాల నాయకులూ చేరిపోయారు. కంట్రోల్ రూమ్‌కి ఎవరు ఫోన్ చేశారో వారు బయలుదేరి వచ్చారు.

ఆగిపోయిన ఒక కారులో పాప "మమ్మీ ఏవిటే ఇదంతా?" అని అడిగితే "ఏమోనే సినిమా షూటింగ్ గాబోలంది" వాళ్ళ మమ్మీ.

ఈలోగా "ఒరే గురూ చూడు ఆ గుంటడు చిరు ఫేన్ అట, పెద్ద లెవలేస్తున్నాడు. మన గేంగ్‌ని పిలు" అన్నాడు బాలు అభిమాని. ఒక హీరో హోండా బయలు దేరింది. "మేమేమీ గాజులు తొడుక్కోలేదు. ఏదిరా మన ఇంద్ర బేచ్" అని అనడమే తడవుగా ఒక బజాజ్ స్ప్లెండర్ స్టార్ట్ అయింది.

యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇది లా అండ్ ఆర్డర్ ప్రోబ్లెమా లేక ట్రాఫిక్ పోలీసులదా అని కొందరు తర్జన భర్జనలు చేస్తున్నారు. ఇంతలో కంట్రోలు రూము బలగంతో సి.ఐ. శాంతారావు గారు వచ్చారు. పేరుకు తగ్గట్టు ఆయన శాంత స్వభావే కాని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎలా చేరాడీయన అని కొందరి సందేహం. పోలీసులు కొంత జనాన్ని అదుపులోకి తెచ్చారు. సి.ఐ. గారు ఆ కుర్రాళ్ళని మీ గొడవేమిట్రా అని అడిగారు.

రామూ అలియాస్ జూనియర్ చిరు చెప్పాడిలా. "సార్! నమస్తే సార్! ఆడి చేతిలో ఒక రూపాయుందండి అది నేను మొదట చూశానండి. అదిగో చూడొరే రూపాయి అన్నానో లేదో ఆడు లాగేసినాడండి. మీరు చెప్పండి





## మేరా భారత్ మహాన్

❋ గత 10,000 సంవత్సరాల ఇతిహాసంలో మన భారత్ ఏ దేశంమీదా దండయాత్ర చేయలేదు.

❋ భారత్ అంకెలు ప్రథమంగా కని పెట్టింది శూన్య అంకె. మన ఆర్యభట కనిపెట్టాడు.

❋ విద్యారంగంలో తక్షశిల నలందా వంటి యూనివర్సిటీలు క్రీ.పూ. 7000, 4000 సంవత్సరాలకు ముందరే ఏర్పడి ప్రపంచంలో ఖ్యాతి గడించినవి.

❋ మన భాష సంస్కృతము. ప్రపంచ భాషలన్నింటికీ తల్లిలాంటిది. దానిని కంప్యూటర్లలో గూడా వాడుతున్నారు.

❋ డెసిమల్ సిస్టమ్ మన దేశంలో క్రీస్తు శకానికి 100 సంవత్సరాలు ముందే కని పెట్టారు.

❋ నౌకాయాన పరిశ్రమ సింథ్‌లో 6000 సంవత్సరాల క్రిందటే పుట్టింది. నవ్‌గతి అనే సంస్కృత పదమునుండి 'నావిగేషన్' అనే ఇంగ్లీష్ పదం పుట్టింది. అలాగే నౌ నుండి నావీ అనే పదం పుట్టింది.

❋ శాస్త్రవేత్త స్మార్ట్ కనుగొనక ముందే మన భాస్కరాచార్య భూమి సూర్యుని చుట్టూ తిరగటానికి ఎంత సమయము పడుతోందన్న సంగతి 5వ శతాబ్దములోనే అంచనా వేశారు. తిథి వార నక్షత్ర గతులు పంచాంగాలలో పేర్కొనబడ్డాయి.

❋ చదరంగం ఆట మన దేశంలో కనుగొనబడింది.

❋ శుశ్రుతుడు 2600 సంవత్సరాలకు పూర్వమే మనిషి శరీరం మీద సర్జరీ చేశారు.

❋ ప్రపంచంలో అనేక దేశాలు ఇంకా ఆటవిక స్థితిలో ఉండగా మన దేశం హరప్పా, సింధు వంటి నాగరికత గల సమాజాలు కలిగి ఉంది.

– వి.కె. మోహన్

సార్ నాయం. మొదట నేను చూడబట్టే కదా అది దొరికింది. మరి నాది కాదా! మరాడేమో నాది కాదని తంతున్నాడండి. మా గురువుని తిట్టాడండి. మీరే చూడండి సార్ ఎలాగ రక్కేసి నాడో". అని రక్తం, చెమట కలిసిన శరీరాన్ని చూపిస్తూ.

సోమూ ఉరఫ్ జూనియర్ బాలూ ఊరుకోలేదు. "మీరే నాయం సెప్పాలండి". రూపాయి చూసి నోడు తీసుకోవచ్చు కదా. సంతలో సింతకాయ ఎవడికి దక్కితే ఆడిదే కదండి. ఆడు సూసి నాదు నాను తీసినాను. పైగా మా గురువుని తిడితే నేనూరు కుంటానా సెప్పండి సారూ" అన్నాడు. జుత్తు రేగి చొక్కా చిరిగి, రక్తం ఓడుతూ ఉక్రోషంతో.

ఇంతలో ఇద్దరు లాయర్లు రంగ ప్రవేశం చేశారు. సి.ఐ. గారు నవ్వుతూ మీరు చెప్పండి సారూ లా ఏవంటుంది అన్నారు. ఇద్దరు లాయర్లు ముఖాలు చూసుకొని "మాకు తెలిసినంత వరకూ లా ఆఫ్ టార్ట్స్‌లో ఇలాంటి కేసు రాలేదండి. బై వే ఆఫ్ పొజిషన్ (స్వాధీన హక్కు) అయితే సోమూదే కాని నేచురల్ జస్టిస్, (సహజ న్యాయం) ఇలా చాలా విషయాలుంటాయి. మరి ఈ కేసుకి కోర్టు ఫీజెంత లాయర్ ఫీజెంత ఇలాంటి చాలా లా పాయింట్లుంటాయి కదండీ" అని నవ్వేశారు.

ఒక తెలుగు పండితులు "రాజ్యము వీర భోజ్యం కదండీ" అన్నారు. మరి అలా అయితే 'జంగిల్ లా' అటవీ న్యాయమే కదా. మరి చట్టమెందుకు రాజ్యమెందుకు మేమెందుకు అన్నాడొక పొలిటిక్స్ లెక్చరర్.

రూపాయి కోసం ట్రాఫిక్ జామ్ అని రేపటి వార్తకు ఫోటోలు, కేబిల్ వీడియోలు చకచకలాడుతున్నాయి. అభిమాన సంఘాలు కలిసి తరలివచ్చాయి.


సి.ఐ.గారికి తలనొప్పి ప్రారంభమైంది. ఈ లోగా సెల్‌లో మెసేజ్ వచ్చింది. "మినిస్టర్‌గారు మరో గంటలో వస్తున్నారు. ఆకస్మిక తనిఖీకి సెక్యూరిటీ ఏర్పాట్లెలా ఉన్నాయి." అని.

సి.ఐ. శాంతారావు గారి శాంతం దిగిపోతోంది. పోలీస్ భావం పెరుగుతోంది. ఈ ఎదవలిద్దర్నీ రెండు తగలనిస్తే కేస్ సెటిలైపోద్ది అనిపించిందాయనకి. ఇంతలో దగ్గర్లో మానవ హక్కుల నాయకుడు కనిపించాడు. ఎందుకులే గొడవ అని సర్దుకో బోయారు.

బాల వికాస సేవా సమితి నాయకు డొకాయన ఆ పిల్లలిద్దరికీ సర్ది చెప్పబోయాడు. కుర్రాళ్ళు ఒప్పుకోలేదు.

"పోనీ ఒన్ బై టూ చెరొక అర్థ రూపాయస్తే పోలేదా" అన్నారొక లెక్కల మాస్టారు. దానికి కుర్రాళ్ళొప్పుకోలేదు.

ఆ దారిన పోయే ముసలమ్మ ఈ గొడవంతా చూసి "బాబూ పోనీ నేనొకమాట చెప్పనా" అంది. కొందరు జనం పకపకా నవ్వేశారు. "నువ్వే ఒక ముష్టి ముసిల్దానివి. పెద్ద పెద్ద లాయర్లూ, పోలీసులు, టీచర్లూ



చెప్పలేని తీర్పునిచ్చేస్తావా చాలా గొప్ప, దానివే నోర్మూసుకో" అని ఎవరో అన్నారు.

దాంతో ముసలమ్మకి చిర్రెత్తుకొచ్చింది. ఆ ముసలమ్మ ఆ జంక్షన్‌లో అందరికీ బాగా తెలిసిన బిచ్చగత్తె. "ముసల్దానికి ధర్మం సెయి బాబూ" అంటూ ఏం దొరికినా తీసుకుని బొడ్డులోని గుడ్డ సంచిలో వేస్తుంది. పావలా, అర్ధా డబ్బు సంచిలోనూ, రిబ్బన్లు, చెంప పిన్నులూ, పాత ప్లాస్టిక్ సంచులూ పెద్ద సంచిలోనూ పడేస్తుంటుంది. చిర్రెత్తిందంటే తిట్లు లంకించు కుంటుంది. ఆమె తిట్లకి జడవనివాడు లేడు. అలాంటి ముష్టి ముసలమ్మ ఏమి చెబుతుందా అని అందరూ ఎదురు చూస్తున్నారు.

మొదటి కుర్రాణ్ణి చూసి 'ఏటిరా నీ బాధ' అంటే వాడి వాదం వాడు చెప్పి తనకు రూపాయి దక్కాలన్నాడు. వెంటనే రెండవ కుర్రాడు తనవాదం చెప్పి తన దగ్గరున్న రూపాయి తనదే అన్నాడు.

"సరే గుంటల్లారా నేను సెబుతానినండి. ఆ రూపాయి నాకివ్వండి" అంది. కుర్రాళ్ళు ముఖాలు చూసుకుని సి.ఐ. వైపు చూశారు. సి.ఐ నవ్వుతూ చిత్రం చూద్దామని తలూపారు. సోమూ కంగుతిని తన దగ్గర రూపాయిని ముసలమ్మకిచ్చాడు.

ముసలమ్మ ఆ రూపాయిని తీసుకుని తన బొడ్డులోని గుడ్డ సంచిలో కలిపింది. జనం బిగ్గరగా నవ్వారు. కుర్రాళ్ళు గోల పెట్టారు. లాయర్లూ, మాస్టార్లూ, సినీ హీరోల అభిమానులూ, మానవ హక్కుల నేతలూ, బాల వికాస సేవా సమితివారూ, పత్రికలవారూ, పోలీసులూ కుతూహలంగా చూస్తున్నారు.

ముసలమ్మ గుడ్డ సంచిలోంచి రెండు రూపాయి బిళ్ళలు తీసి ఇద్దరు కుర్రాళ్ళ చేతుల్లో చెరొక రూపాయి పెట్టింది. "ఏరా నువ్వు చూశావు గనుక ఒక రూపాయి నీది, నీవు తీశావు గనుక ఈ రూపాయి నీది. ఇక మీ ఇళ్ళకెళ్ళి ముఖాలు కదుక్కోండి ఎదవల్లారా! మీ హీరోలు ఎప్పుడైనా రూపాయి గురించి కొట్టుకున్నార్రా?" అని తిట్టింది. రామూ, సోమూ మళ్ళీ జట్టు కట్టుకుని రోడ్డు దాటి వెళ్ళిపోయారు. లాయర్లూ, టీచర్లూ, నేతలూ, పోలీసులూ, విలేఖర్లు తెల్లబోయారు.

ముసలమ్మ ధోరణి ప్రారంభమైంది. "ఏం బాబులూ మీరంతా చానా చానా గొప్పోళ్ళు మీ బుర్రల్లో బోల్డు తెలివుంది గానీ మీ జేబుల్లో పర్సుల్లో ఒక రూపాయినేదా? మీ పిల్లలిలాగే కొట్టుకుంటే ఇలాగే దిక్కులు చూస్తారా? ఎల్లండెల్లండి మీ పనులు మీకుంటాయి. నా పని నాకున్నాది" అంది.

సి.ఐ. గారికి మళ్ళీ మెసేజ్ వచ్చింది. వార్తాపత్రికలవారు, కేబుల్ వారు మంత్రి రాకకై మళ్ళారు. అంత ట్రాఫిక్ జామ్‌లోనూ ముసలమ్మకు చోటిచ్చారు పోలీసులూ, ప్రజలూ.


ఇంటికెళ్ళాక ముసలమ్మ మనుమడు డబ్బు సంచి తీసి లెక్కేసి, "ఈ పూట బత్తేనికి ఒక రూపాయి తక్కువౌతుందే మామ్మా!" అన్నాడు.

"పోన్లేరా ఇద్దరు గుంటల తగువు తీర్చానులే, ఈ పూటకేం దొరికితే అదే తిందాం" అంది ముసలమ్మ ఆమె కంటిలో ఒక సంతోష బాష్పం. దీపం బుడ్డి కాంతిలో కూడా ముత్యంలా మెరుస్తోంది.

మనవడికి పెద్దగా అర్థం కాలేదు గాని ఇంతకన్న రెట్టింపు డబ్బు తెచ్చినప్పుడు కూడా మామ్మ ముఖం ఇంత సంతోషంగా ఉండటం వాడెప్పుడూ చూడలేదు. *

## నా జుట్టు నా ఇష్టం!

కొన్నాళ్ళు అనారోగ్యంతో మంచాన పడి ఇప్పుడిప్పుడే నైట్ పార్టీల్లో కనిపిస్తున్న కరీనాకపూర్ జుట్టు వెరైటీగా ఉంటోంది. ఆ రహస్యమేంటో కనుక్కుందామని 'ఏంటి కథ?' అనడిగితే "అందరిలా ఒకే పద్ధతిలో ఉంటే ఏం బావుంటుందని వెరైటీ కోసం ఇలా చేస్తున్నాను. ఏం బావుందా?" అంటూ మనల్నే మళ్ళీ అడిగింది కరీనా. ఇంతకీ అసలు కథ అది కాదట! అనారోగ్యంతో అన్ని రోజులు మంచాన పడ్డ అమ్మడి జుట్టంతా రాలిపోయిందట. అసలు విషయం బయట పడితే అవకాశాలు తగ్గుతాయనుకుందేమో! అది దాచడానికి మనల్ని బురిడీ కొట్టించ బోయింది.





## పట్ట పగ్గాల్లేవు

బాగా పాపులర్ కావాలంటే ఇంతకన్నా మంచి మార్గం లేదనుకుందేమో నటి నిగార్‌ఖాన్, అడ్డూ ఆపూ లేకుండా సెక్సీ పోజులిస్తూ పలువురిని ఆకర్షించే పనిలో పడింది. నిగార్‌ఖాన్ పోజులు చూసిన పెద్దలు మాత్రం బిపాసా, మల్లికా షెరావత్‌లు ఏమాత్రం సరిపోరని అంటున్నారు. బాలీవుడ్ పత్రికలతో పాటు ఏ వెబ్‌సైట్ చూసినా నిగార్‌ఖాన్ ఫోటోలు స్వాగతం పలుకుతున్నాయి. బాలీవుడ్‌తో అవకాశాలు పొందాలంటే ఏమేం చేయాలో నిగార్‌కి బాగా తెలిసినట్లుంది.